చిన్నకథ

సంగ్లా స్లీడరుగారి షష్టిపూర్తి పుత్రవాలు దగ్గిర పడుతూండగానే నేను దూరప్రాంతాలు వెళ్ళవలసి వచ్చింది. తిరిగి వచ్చేనాటికి పుత్రవాలు ముగిసి నాలుగు రోజులు గూడా గతించినవి. ఆ యాత్రి వారింటికి వెళ్ళి నా అభివాదాలు తెలుపుకొని పిన్నా పాటీ మాట్లాడుతూ కూచున్నా. ఆయన ప్రక్కన పిల్లి విరమించుకొన్నాడు—షష్టిపూర్తి రోజే. కోడళ్ళలుగా ధనం ఆర్జించాడు. విరివిగా దాతృత్వాలు చేశాడు. జీవితాన్ని ఒకసారి వెనుదిరిగి చూచుకోగల సుదినాలను పోగుజేసుకొన్నాడు.

'మీ కోర్టు అనుభవం మొత్తంలో—ఉత్కృష్టమైనది, మా వంటివాళ్ళకు ఆసక్తి కలిగించేది—ఏం కేసండీ?" అని నేను ప్రశ్నించాను.

స్లీడరుగారు అదొక విచిత్రమైన చూపు నా వైపు విసిరారు. నోట్లో చుట్టను కిందికి వదిలేశారు. తోటలో వెన్నెల వంక ఒకసారి చూసి—

శ్రీ మునిపల్లె రాజు

'అవును, ఒక పెద్ద మోసగాడి కేసు నాకు తెలుసు. అంటే అందులో నాకు వకాల్తాపాత్రా వున్నది. తీరా కేసు గెల్చింతర్వాత గాని ఆ వ్యక్తి నైజ గుణం నాకు తెలిసిరాలేదు. నేను వప్పులో కాలువేశాను. ఆ వ్యక్తి యింకా బతికే వున్నాడు అక్కడే వున్నాడు"—అన్నాడు.

"ఇక్కడా?"

"ఆ యింట్లో—"

స్లీడరుగారు వేలుతో చూపించిన పెద్దమేడ నీలి నాయుడిది. ఆయన షష్టిపూర్తి పుత్రవాలు ఇక్కడ్లో క్రమంగా నడుస్తుంది.

"ఎవరూ..... ? నీలి.....నాయుడా?"

"అవును—అతగాడే....."

ఇద్దరం చాలసేపు మాట్లాడుకోలేదు. మళ్ళీ చుట్ట వెలిగించి స్లీడరుగారు కథలాగా చెప్పటం ప్రారంభించారు.

* * * *

'మీరంతా షష్టిపూర్తి కమిటీ అని నా అనుమతికోసం వచ్చినప్పుడు నక్కుల జాతిని చూసినట్లు అనిపించింది. నా మొదట్లో ముందా? నేను లూ పాడావిడి పుత్రవాలకు అప్పట్లో నైతికమైన కనవరిచాను. ఎందుకో తెలుసా? ఈ ప్రబుద్ధుడి పేరు అందులో ప్రముఖంగా వుండటంవల్లనే. ఇప్పటికీ నా మీద కమిటీవాళ్ళు డబ్బు తెమ్మంటే, కనీసం లూ మహానుభావుడి ఫోటో చేసి పెట్టమంటే, తగిలి